సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : నేరగాళ్ళు రోజుకో కొత్త మార్గాన్ని ఎంచుకుని నేరాలకు పాల్పడుతున్నారని, ఇటీవల కాలంలో మొబైల్ ఇంటర్నెట్ వినియోగం పెరగడంతో ఎక్కడో ఉన్న వ్యక్తులు కూడా నేరాలకు పాల్పడి సొమ్ములు దోచుకోవడంతో పాటు మానసికంగా ఇబ్బందులకు గురిచేసే అవకాలు ఎక్కువగా ఉంటున్నాయని రూరల్ ఎస్సై ఎన్. లక్ష్మణ్ అన్నారు. గురువారం మండలంలో ధర్మపురం జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, మైనర్లు వాహనాల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే పెద్దలపై కేసులు జరిమానాలు ఉంటాయని తెలిపారు. ఇంట్లో పిల్లలు తల్లిదండ్రులకు తెలియకుండా మొబైల్ ఫోన్లను వినియోగించరాదని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తోటి వారిని కలివిడి ఉంటూ చదువు పై శ్రద్ధ వహించాలని అన్నారు.

ఉచిత ఇసుకపై ఫిర్యాదులకు టోల్ ఫ్రీ ఏర్పాటు

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలో ఉచిత ఇసుక కార్యకలాపాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు పటిష్ట ప్రణాళిక సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ఇసుకపై ఫిర్యాదులకు 18004256012 టోల్ ఫ్రీ నెంబర్, 9701691657 వాట్సాప్ నంబర్ 24 గంటలూ పనిచేస్తాయని చెప్పారు.కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్, జిల్లా ఎస్పీ కె వి మహేశ్వర రెడ్డితో కలసి మాట్లాడారు. జిల్లాలో ప్రస్తుతం కొత్తూరు మండలం అంగూరు వద్ద స్టాక్ యార్డ్ ఏర్పాటు చేశామని, అక్కడికి వచ్చే ట్రక్కులలోకి ఇసుకను లోడ్ చేయబోయే తేదీ, సమయాన్ని సరిగ్గా పేర్కొంటూ బుకింగ్ రశీదును జారీ చేస్తామని చెప్పారు. ప్రతి కేటగిరీ వాహనంపై కిలో మీటరుకు, మెట్రిక్ టన్నుకు రవాణా ఛార్జీలను ఖరారు ఖరారు చేసామన్నారు. ఇసుక రవాణా చేసే వాహనాలు తప్పనిసరిగా ఆర్టీవో కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తిగా ఉచితమని, రిజిస్ట్రేషన్ లేని వాహనాలు సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. ఇసుక రవాణాకు సంబంధించి రవాణాదారులు ఎలాంటి ఉల్లంఘనలు చేసినా అన్ని సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. స్టాక్ యార్డు వద్ద ఎటువంటి వాహనం అనవసరంగా వేచి ఉండకుండా చూస్తామని, ఇసుక కార్యకలాపాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా పర్యవేక్షించేందుకు స్టాక్ యార్డులకు సమీపంలో రెవెన్యూ/పోలీస్/పంచాయతీలతో కూడిన ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అంగూరు, సోమరాజుపురం లో సచివాలయం లో బుకింగ్ కేంద్రం సిద్ధం చేశామని, ఈ బుకింగ్ కేంద్రంలో ముందుగా స్లాట్ బుక్ చేసుకోవాలని, ప్రతీ స్లాట్ లో రెండేసి గంటలకు సమయం కేటాయించి కనీసం 15 వాహనాలకు లోడింగ్ అనుమతి ఇస్తామని, బుకింగ్ కేంద్రం ఉదయం 6.00 గంటలనుండి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే పని చేస్తుంద న్నారు. రాత్రి వేళల్లో ఇసుక రవాణా నిషేధించామని స్పష్టం చేశారు. లోడింగ్, ఇతర ఖర్చులు కలుపుకొని ఇసుకను టన్ను రూ.340 ధర నిర్ధారించినట్లు చెప్పారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టడం కోసం పైడి భీమవరంలో నిరంతరాయంగా పనిచేసేలాగా చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో మైన్స్ ఉప సంచాలకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి ఒక పారిశ్రామిక వేత్తగా ఎదగాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: ప్రతీ విద్యార్థి ఒక పారిశ్రామిక వేత్తగా ఎదగి, పలువురికి ఉపాధి కల్పించాలని నీస్బడ్ మాస్టర్ ట్రైనర్, సాయి రాం అన్నారు. గురువారం స్థానిక ఎల్.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో ఔత్సాహిక పారిశ్రామికుల అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ట్రైనర్, సాయిరాం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యా సంస్థలు, పరిశ్రమల మధ్య అనుసంధానం, అవగాహన ఎంతో అవసరమని తెలిపారు. వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు సాధ్యమని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు ఉద్యోగాలు కోసం చూడకుండా తమ ప్రాంతాలకు అనువైన పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్, ఢిల్లీశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్, ఎం.ప్రసాదరావు, మోహనరావు, ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఆమదాలవలస రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కాంట్రాక్టర్ కు సూచించారు. శ్రీకాకుళం నుంచి ఆమదాలవలసకు నిర్మాణం అవుతున్న రోడ్డు పనులను రాగోలు వద్ద గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలల్లోనే నిర్మాణ పనులు చేపడుతుండడం ఆనందంగా ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం వల్ల అనేకమంది తమ ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం రోడ్డు పనులను అసంపూర్తిగా వదిలేయడంతో వాహనదారులు నానా అవస్థలు ఎదుర్కొన్నారని 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో వారు తమ ఆగ్రహాన్ని చూపించారని తెలిపారు. ప్రజల కనీస అవసరాలను కూడా వైసిపి ప్రభుత్వం తీర్చలేక పోయిందని చెప్పారు. అభివృద్ధిని పూర్తిగా విస్మరించి ప్రజలతో ఆడుకుందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా కొనసాగు తున్నాయని తెలిపారు. కొద్ది నెలల్లోనే నిర్మాణ పనులను పూర్తి చేసి రోడ్డున అందిస్తామని చెప్పారు ఈయనతో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సారవకోట లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రం సారవకోట విద్యు త్ సబ్ స్టేషన్ పరిధిలో శు క్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆ శాఖ ఏఈ జె రమేష్ తెలిపారు టెక్కలి ఎద్యుకేట్ ఇంజనీర్ జి శంకర్రావు ఆదేశాల మేరకు 11 కెవి లంబ పీడర్ పై మరమ్మత్తులు మరియు చెట్లు కొమ్మలు తొలగించడం నిమిత్తం మాలువ దాస్ పురం, మనసులోవ, బొంతు, సవర బొంతు, బొంతు జంక్షన్, చిన్న కిట్టాలపాడు, కురిడింగి, మహ సింగి, కొత్తపేట, గొల్లపేట, నారాయణపురం, పెద్దలంబ, తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు.

లెవెన్ కెవి ఇరిగేషన్ పీడర్‌పై విద్యుత్ సరఫరా నినిపివేత

లెవెన్ కె.వి ఎత్తిపోతల పథకాల ఫీడర్ పై మరమ్మతులు చెట్ల కొమ్మలు తొలగించడం నిమిత్తం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని కనుక బద్రి, తొగిరి, చీడిపుడి, బైదిలాపురం, ఇరిగేషన్ స్కీములకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయన తెలిపారు. లెవెన్ కె.వి దాసుపురం పీడర్ పై విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది లెవెన్ కె.వి దాస్ పురం ఫీడర్ పై మరమ్మత్తులు చెట్ల కొమ్మలు తొలగించుట నిమిత్తం ఉదయం 8 గంటల నుండి రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని కావున ధనుపురం నవతల వ్యవసాయ వినియోగదారులకు వాటర్ స్కీంకు విద్యుత్ నిలిపివేయబడుతుందని ఏఈ రమేష్ తెలిపారు వినియోగదారులు తెలుసుకొని సహకరించాలని కోరారు.

సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

పిడియస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్

విశాలాంధ్ర-పలాస: సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.యస్.యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం పలాస సూది కొండ కాలనీ న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ1071,ఎస్టీ 640, బీసీ1152, మైనార్టీ 118 సంక్షేమ హాస్టల్ లలో ఉంటూ సుమారు ఆరు లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, ప్రభుత్వం 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు నెలకు 1400 రూపాయలు, ఇంటర్, డిగ్రీ ,పిజీ విద్యార్థులకు 1600 రూపాయలు మెస్ చార్జీలు ఇస్తున్నారన్నారు. విద్యార్థులకు పూటకు 15 రూపాయల నుండి 17 రూపాయల మధ్యలో మెస్ చార్జీలు ఇచ్చినట్లు అవుతుందన్నారు. మార్కెట్లో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నా ఏళ్ల తరబడిగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను ప్రభు త్వాలు పెంచడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నివేదికల ప్రకారం ఒక విద్యార్థి ఆరోగ్య వంతంగా ఉండాలి అంటే 2600 క్యాలరీల శక్తి అవసరమని, ఈ చాలీచాలని మెస్ చార్జీలతో ఈ శక్తి అసాధ్యమన్నారు. కావున పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను నెలకు 3000 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఐదు నెలలుగా పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లులను, ఏడు నెలలుగా పెండింగ్ లో ఉన్న కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్ లలో ఖాళీగా ఉన్న కుక్, కమాటి,వాచ్ మెన్ ,పోస్టులను వెంటనే భర్తీచేయాలని కోరారు. విద్యార్థినుల హాస్టల్ కు రక్షణ కల్పించాలని, ఏజెన్సీలో ఉన్న హాస్టల్‌కు దోమ తెరలను పంపిణీ చేయాలని, హాస్టల్‌లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు నోట్ బుక్స్ ప్రభుత్వం సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పి.డి.యస్.యు నాయకులు అర్జున్, సందీప్, శివాజీ, పవన్, ప్రవీణ్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ సీఐగా మోహనరావు

విశాలాంధ్ర-పలాస: సాధారణ బదిలీ ల్లో భాగంగా జిల్లాలో కాశీబుగ్గ అర్బన్ పోలీసు స్టేషన్ సీఐ గా డి మోహన్ రావు బాధ్యతలు చేపట్టారు.బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కాశీబుగ్గ పోలీసు స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, నిర్వహించాల్సిన విధులు,బాధ్యతల పట్ల సిఐ నకు దిశా నిర్దేశం చేసారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-మందస: మందస, హరిపురం 11కేవీ ఫీడర్స్ కు అనుకొని వున్న చెట్లను, కొమ్మలును తొలగించనున్న నేపథ్యంలో శుక్రవారం మందస, హరిపురం ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నదని మందస మండల విద్యుత్ శాఖ ఏఈ పి.యోగేశ్వర రావు గురువారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నదని వినియోగదారులు గమనించి సహరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

68 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-హిరమండలం: మండలం లోని రెల్లివలస గ్రామం లో 68 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు హిరమండలం పి హెచ్ సి వైద్యాధికారి సి హెచ్ సాయి గీత తెలిపారు.. గురువారం 104 మొబైల్ ద్వారా మండలం రెల్లివలస గ్రామంలో గ్రామం లోని ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు జాగ్రత్త లు తెలియజేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని పిలుపు నిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, రోగాలు పట్ల అప్రమత్తం గా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం 104 సిబ్బంది ఆశ కార్యకర్తలు, ఎ ఎన్ ఎమ్ తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికే గ్రామ సభలు

టిడిపి మండల అధ్యక్షుడు వేంకటరమణ

విశాలాంధ్ర-జలుమూరు: రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కే పవన్ కళ్యాణ్ పంచాయతీ అభివృద్ధి కోసం గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించడం హర్షదాయకమని సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు. శు క్రవారం గ్రామస్థాయిలో జరిగే గ్రామ సభలకు ప్రజలు పాల్గొవాలని ఆయన కోరారు. మండల స్థాయిలో తమ గ్రామాల్లో జరిగే గ్రామ సభల్లో క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్ లు గ్రామస్థాయి టిడిపి నాయకులు కచ్చితంగా పాల్గొవాలని కోరారు.

హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన

విశాలాంధ్ర-కవిటి: హెచ్ఐవి ఎయిడ్స్ గురించి లేనిపోని అనుమానాలు అపోహలు వద్దని జాగ్రత్తలు పాటిస్తే ఎటువంటి ప్రమాదం లేదని పియు ట్రాక్కర్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం మాధవరావు అన్నారు. ఏపీ రాష్ట్ర ఎయిడ్స్ సంస్థ ఆదేశాలు మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ వారి సహకారంతో వైసిబి, పి యు ట్రాక్కర్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మీకు తెలుసా అనే కార్యక్రమాన్ని ఆర్ బెలగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. అనంతరం వైసీబి టిబిపియు వారి సహాయంతో సిబిఎస్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నమిత కుమారి సాహు, హెచ్ ఈ లు హసనుల్ల, రవికుమార్, కే కృష్ణారావు, శోభన్ బాబు, వంశి, వై సి బి టక్కర్ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పని సర్దుబాటులో అసంగతాలను సవరించాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్/ ఆమదాలవలస: పనిసర్దుబాటులో అసంగతాలను సవరించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి అన్నారు. ఎస్టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా లావేరు మండలంలో పలు పాఠశాలలను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం మధ్యలో పదవీ విరమణ, అనారోగ్యం కారణంగా దీర్ఘకాలిక సెలవుల్లో ఉండటం, ఇతరత్రా కారణాల వల్ల ఏర్పడ్డ ఖాళీలకు ప్రతీ ఏటా పని సర్దుబాటు చేసి పూర్తిగా టీచర్లు లేని పాఠశాలకు, అలాగే సబ్జెక్టు టీచర్లు కొరత ఉన్న పాఠశాలకు తాత్కాలిక సర్దుబాటు చేయడం గతంలో వున్నదేనని అన్నారు. అటువంటి సర్దుబాటుకు మేము ఎప్పుడూ వ్యతిరేకం కాదని, సమస్య అంతా పని సర్దుబాటు పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున పోస్టులు మిగులు ఉన్నట్లు చూపే ప్రయత్నం చేస్తుందని చెప్పారు. ఒక ప్రక్క 117జీవో రద్దుకు ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెబుతూనే అదే ఉత్తర్వులు ప్రాతిపదికన సర్దుబాటు చేయడం వారి ద్వంద్వ వైఖరిని తెలియజేస్తుందని పేర్కొన్నారు. స్థానిక వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 3,4,5 తరగతులు విలీనం అయిన ఉన్నత పాఠశాలలో గణితం, ఆంగ్లంతో పాటుగా అన్ని సబ్జెక్టులకు రెండేసి పోస్టులును కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె. శ్రీనివాసరావు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మణరావు, శ్రీనివాసరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రణస్థలంలో నేడు విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర-రణస్థలం: మండలం లో లైన్ కు అడ్డుగా ఉన్న చెట్లు కొమ్మలు తొలగించుటకు, ఇతర మరమత్తులు చేయుటకు రణస్థలం 33/11కెవీ సబ్ స్టేషన్ పరిది లో గల 11కేవీ కమ్మసిగడాం ఫీడర్ సంబంధించి కొండములగాం, కమ్మసిగడాం, వెల్పురాయి, దేవరపల్లి, అర్జునవలస పంచాయతీ లకు మరియూ ఎర్రవరం 33/11 కేవీ సబ్ స్టేషన్ మరమత్తుల కోసమై ఎర్రవరం, గోషాం, కృష్ణాపురం, తెప్పలవలస, వి. యన్. పురం పంచాయతీ లకు రేపు అనగా తేదీ 23-08-2024 న శుక్రవారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నము 02:00 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ప్రజలు సహరించాలని విద్యుత్ శాఖ ఈ ఈ యస్ బాయ్యాన్నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ గా బాలాజీ ప్రసాద్

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస పురపాలక సంఘం కమిషనర్ గా పూజారి బాలాజీ ప్రసాద్ ను నియమి స్తూ మున్సిపల్ కమిషనర్ మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు నెల్లిమర్ల మున్సిపాలిటీకి శానిటరీ ఇన్స్పెక్టర్ గా బదిలీపై వెళ్లి కమిషనర్ గా పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టారు. ఆమదాలవలస లో వేకెన్సీ పొజిషన్లో కమిషనర్ గా పూజారి బాలాజీ ప్రసాద్ నియమితులయ్యారు. గతంలో ఈయన ఆమదాలవలసలో శానిటరీ ఇన్స్పెక్టర్ గా ఇన్చార్జి కమిషనర్ గా విధులు నిర్వహించారు. త్వరలో కమిషనర్ గా బాధ్యతలు చేపట్టాల్సి ఉంది.

గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-మందస: మందన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరమునకు గాను గెస్ట్ (అతిథి) అధ్యాపకులు గా పని చేయడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపావ్ బత్సల తేజేశ్వర రావు గురువారం ప్రకటనలో తెలిపారు. ఓ.ఏ వృత్తి విద్య (ఆఫీస్ అసిస్టెంట్ షిప్) కోర్సులో టైపు మరియు షార్ట్ హేండ్ లెక్చరర్ పోస్టు ఖాళీగా ఉందని తెలిపారు.పోస్ట్ గ్రాడ్యుయేట్‌లో సంబందిత సబ్జెక్ట్ లో 50% మార్కులకు తక్కువ కాకుండా ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఒక సెట్ నకలు పత్రాలు, ఫోటో తో సహా సంబంధిత బయో డెటాను నేరుగా ఈ నెల 23 వ తేదీ సాయంత్రం 4 గం.లోపు ప్రభుత్వ జూనియర్ కళాశాల, మందస కార్యాలయం కు దరఖాస్తులు అందజేయాలన్నారు.విశ్రాంత ఆచార్యులు,అధ్యాపకులు, జూనియర్ అధ్యాపకులకు ప్రాధాన్యం ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ బత్సల తేజేశ్వరరావు తెలిపారు.

ఎమ్మెల్యేను అభినందించిన బార్ అసోసియేషన్

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం/కవిటి : వరుసగా మూడు పర్యాయాలు శాసన సభకు ఎన్నికైన ఎమ్మెల్యేను డాక్టర్ బెందాళం అశోక్‌ను బార్ అసోసియేషన్ అభినందించింది. అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్. రమణయ్య, ఎస్వీఎస్ రంగారావుల ఆధ్వర్యంలో న్యాయవాదులు ఎమ్మెల్యేను క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేసారు. బెల్లుపడా మీదుగా జాతీయ రహదారికి చేరుకునే రోడ్డు రద్దీగా మారి భారీ వాహనాలు వెళ్తుండటంతో ఆ మార్గంలో ఉండే నీటి కాల్వలపై కల్వర్టులు కూలిపోయే ప్రమాదం ఉందని, తద్వారా ఆ ప్రాంత రైతులకు ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కల్గుతాయని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. బాహుదా పై కొత్త వంతెన త్వరితగతిన నిర్మాణం జరిపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ముఖ్య అధికారులు గైర్హాజరు తో సాగిన మండల సమావేశం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం జరిగింది. కీలకమైన శాఖలకు సంబంధించిన ముఖ్య అధికారులు రాకపోవడంతో, ఆశాఖ సంబంధించిన కింది స్థాయి అధికారులు హాజరయ్యారు. ఇరిగేషన్ శాఖ పై సభ్యులు లేవనెత్తే అంశాలపై పూర్తిస్థాయిలో సమాధానం రాలేదు. వైద్య ఆరోగ్యశాఖ తరపున డీజీపురం పిహెచ్సి వైద్యులు డాక్టర్ సుధీర్ మాట్లాడారు. ప్రస్తుతం మండలంలోని నాలుగు పీహెచ్సీలో ఆరు నెలలకు సరిపడా పాముకాటుకు,కుక్క కాటుకు టీకాలు అందుబాటులో ఉన్నా యన్నారు. పాముకాటుకు నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తే ప్రమాదం తప్పదన్నారు. దీనిపై ఆశ, ఏఎన్ఎంలతో గ్రామాల్లో విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. వెలుగు అధికారులు మాట్లాడుతూ, పీఎంఈజీ పథకం కింద రూ లక్ష నుంచి, పదిలక్షల వరకు సబ్సిడీపై లోన్లు మంజూరు అవుతున్నాయని తెలిపారు. గ్రామస్థాయిలో చిన్న కుటీర పరిశ్రమలకు ప్రోత్సహించేందుకు 18 నుంచి 50 ఏళ్ల మధ్య వారు బ్యాంకులు ద్వారా రుణాలు పొందొచ్చన్నారు. రెవిన్యూ శాఖపై జరిగిన చర్చలో తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఓటర్ నమోదుకు ఇంటింట సర్వే చేస్తున్నట్లు చెప్పారు. గతంలో జరిగిన శాశ్వత భూహక్కు చట్టంపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తామని తెలిపారు.వ్యవసాయశాఖపై జరిగిన చర్చలో ఎరువులు, డీఏపిలు అందుబాటులో లేవని సభ్యులు సూరాడ రాజారావు లేవనెత్తిన ప్రశ్నలకు వ్యవసాయ అధికారి సురేష్ సమాధానం ఇస్తూ,మూడురోజుల్లో పై అధికారులతో మాట్లాడి అందుబాటులోకి తెస్తామని తెలిపారు. విష సర్పాలు, అడవి జంతువులకు హాని తలపెట్టకుండా అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాల వసంతరెడ్డి, ఎంపీడీవో ప్రేమలీల, వైస్ ఎంపీపీలు పొందల తులసమ్మ రామక్రిష్ణ, నక్క చింతామణి భీమారావ్, వివిధ శాఖల అధికారులు చిన్నవాడు, తహశీల్దార్ ప్రవీణ్, దామోదర పాత్రో, ఎంపీటీసీలు బుద్ద రాజేశ్వరి, దూబ లక్ష్మీ వేణుగోపాల్ రాజ్, చింతల రాజులు, బచ్చల సుదాకర్, సర్పంచులు శ్రీరంగం వీరాస్వామి, పల్లి జోగారావు, ఎన్ని మన్మదారావు,బుద్ద మోహన్ రెడ్డి,కళింగపట్నం లక్ష్మీ అప్పారావు, దితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పదవి పైనే కలమట గురి

విశాలాంధ్ర-కొత్తూరు : నామినేటెడ్ పదవుల నియమానికి కూటమి ప్రభుత్వం సిద్ధం అవుతున్న నేపథ్యంలో పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణమూర్తి కి ఏ పదవీ దక్కుతుందన్నది చర్చ సాగుతోంది. కలమట కుటుంబానికి రాజకీయంగా అత్యంత సన్నిహి తులు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మాజీ ఎంఎల్ఏ కలమాట కు ఏదో ఒక నామినేటెడ్ పదవిని కట్టబెట్టా లనే దృక్పథం తో ఉన్నారని కలమట సన్నిహితులు చెప్తున్నారు. అయితే కార్పొరేషన్ నామినేటెడ్ పదవీ కన్నా ఏం.ఎల్.సి పదవీ పైనే మక్కువ చూపుతున్నారని విశ్వసనీయ సమాచారం, ఎమ్మెల్సీ పదవులు భర్తీ కు ఇంకా ఏడాదిన్నర సమయం. ఉంది ఈ లోగా ఏదో ఒక కార్పొరేషన్ పదవి కి ఒకే చెయ్యాలని కొందరు సన్నితులు మాజీ ఎం.ఎలఏ కలమటకు నచ్చచెప్తున్నట్లు సమాచారం మరి టీడీపీ అధినేత సిఏం చంద్రబాబు కలమటకు ఏ స్థానంలో కుర్చోబెడతారో వేచి చూడాలి.

గణితశాస్త్ర అధ్యాపకుని పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-నందిగాం: ప్రభుత్వ జూనియర్ కళాశాల, నందిగాం లో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను గణిత శాస్త్రంలో అతిథి అధ్యాపకునిగా పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీ ఆర్ జనార్ధనరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో సంబంధిత సబ్జెక్టులో 50శాతం మర్కులకు తక్కువ కాకుండా ఉండాలన్నారు. ఒక సెట్ నకలు పత్రాలు, ఫోటోలతో సహా బయోడేటా ను నేరుగా ఈ నెల 23వ తారీఖు 4.30 గంటల లోగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నందిగాంలో దరఖాస్తులను అందజేయాలన్నారు. విశ్రాంత అధ్యాపకులకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు.

సేవా సైనికుడు శ్రీనివాసుడు...

పలు రంగాల్లో సేవా కార్యక్రమాలు చేస్తోన్న సూర శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మనిషి ప్రధానంగా ఒక సామాజిక సమాజంలో సభ్యుడు. కాబట్టి మనం మన గురించి మాత్రమే కాకుండా, సమాజం యొక్క సంక్షేమం మరియు అభివృద్ధి కోసం కూడా శ్రద్ధ వహించాలి. మన కోసం మనం ఆరాటపడటం కంటే కూడా.. వేరే వాళ్లకు సహాయం చేసి, వారి కళ్ళలో ఆనంద భాష్పాలు చూసినప్పుడు వచ్చే ఆత్మ సంతృప్తి, అనుభూతి, అనేవి స్వర్గపులాంటివి అని.. మన శ్రీనివాసుడి భావం. ధనవంతులు అందరూ గుణవంతులు కాలేరు.. గుణవంతులు అందరూ దానవంతులు అవ్వలేరు. సూర శ్రీనివాసరావు లో మాత్రం ఇవన్నీ మెండుగా ఉన్నాయి. దాతృత్వం తో పాటు సమాజ సేవ లో ఒక సైనికుని వలే ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తో పాటు పలు సేవా కార్యక్రమాలతో సమాజ శ్రేయస్సుకు పాటుపడుతూ పలువురి మన్ననలు పొందు తున్నారు. ఒక సామాన్య రైతు కుటంబంలో పుట్టి తన కష్టాన్నే పెట్టుబడిగా వ్యాపార రంగం లో ప్రవేశించి వినియోగ దారుల మనసు గెలుచుకొని వ్యాపార రంగం లో మంచి స్థితికి చేరుకున్నారు. చదువుకున్నది తక్కువే.. కానీ సంస్కారంలో.. పిహెచ్ డి చేసిన వ్యక్తి.. సూర శ్రీనివాస్. విద్య, వైద్య ఆధ్యాత్మిక, క్రీడా ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో రంగాల్లో తన సేవలు అందిస్తూ అందిరి చేత మా 'శీనన్నతో ' చెప్పుకుంటే సహాయం చేస్తారు అనేంత గా పేరు సంపాదించుకున్నారు సూర శ్రీనివాస రావు. ఇంతకీ ఎవరీ శ్రీనివాస్... ఎచ్చెర్ల మండలం కుశాలపురం గ్రామం లో గున్నయ్య వైకుంఠ మ్మ ఐదవ సంతానం శ్రీనివాస రావు. ముగ్గురు అన్న దమ్ములు, నలుగురు అక్క చెల్లెళ్లతో పెద్ద కుటుంబం వలన ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో శ్రీనివాసరావు బాల్యం నడిసింది. చదువు పై కూడా దృష్టి పెట్ట లేని పరిస్థితి. దొరికిన పని చేసి కష్టాన్ని నమ్ముకుని అంచెలంచెలుగా ఎదిగి నేడు తిరుగులేని వ్యాపారవేత్తగా చేరుకున్నారు. ఇప్పుడు సూర శ్రీనివాస్ గురించి సిక్కోలు ప్రజలకు వివరించనక్కరలేదు. తన వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ ప్రయోజనాలకు ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చే వ్యక్తిగా అందరికీ సుపరిచితుడే.. మన శ్రీనన్న. సమాజం పట్ల బాధ్యతలు కలిగిన వ్యక్తి.. చిన్న చిన్న సహాయాలు చేసి చాలా గొప్పలు చెప్పుకొనే వ్యక్తులను చూసే వుంటాం... కానీ లెక్కపెట్టడానికి కూడా వీలులేనన్ని సహాయాలు చేసి.. ఇంకా చేస్తూ కూడా ఎటువంటి హంగూ, ఆర్భాటాలు లేకుండా.. మనలో ఒకరిలా కలిసిమెలిసి ఉంటారు మన శ్రీనన్న.. కష్టం తెలిసిన మనిషిగా కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడానికి తన సంపాదనలో కొంత అభాగ్యులకు, సమాజ శ్రేయస్సుకు కు ఖర్చు పెట్టాలనే కృత నిశ్చయంతో తన పుట్టిన రోజు నాడే ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి..తన ట్రస్ట్ ద్వారా ప్రతీ ఏడాది., జిల్లాలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలల్లో కూడా పదవ తరగతి విద్యార్థులకు పరిక్షా కిట్స్ పంపిణీ కార్యక్రమం చేపడతారు. ఎక్కడ అన్నదానం నిర్వహిచాలన్నా కూడా మొదట వినపడే... పదం మన సూర శ్రీనివాస్ అన్నదే... ఇలా ఒక్కటేంటి.. ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ పలువురి మన్ననలు పొందుతూ.. సేవా కార్యక్రమాల్లో ముందుకు పోతున్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో ఒక్కొరూ.. బయటికి రావడానికి కూడా భయపడుతుంటే... లాకౌట్‌లో ఉపాధిలేక ఆకలితో అలమటిస్తున్న ఎంతో మంది.. అభాగ్యులకు అన్నం పెట్టి, నిత్యావసరాలు సమకూర్చారు. దేవాలయాలకు, చర్చిలకు, మసీదులకు విరాళాలు, అసుపత్రులకు అంబులెన్సు, ప్రతిభ కలిగిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతులు, నీటి కొరత ఉన్న గ్రామాలకు మంచి నీటి సౌకర్యం కల్పించడం, తెలుగింటి పండుగలకు నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ.. క్రీడా టోర్నమెంట్లు నిర్వహణకు సహాయాన్ని అందించడం, ఒకటి కాదు రెండు కాదు.. ప్రతీ రంగానికి ... ఆయన తన వంతు సహాయ సహకారాలు అందించారు. అంపోలు సబ్ జైలులో.. ఖైదీల అవసరాలమేరకు పిండిమిల్లును ఏర్పాటు చేశారంట. ఖైదీలను సైతం ప్రేమించగలిగే.. మహెూన్నతమైన మనస్తత్వం కలిగిన మానవతావాది.. సమాజ సేవకుడు, స్వీయత్యాగి అయిన మన సూర శ్రీనివాసుడి జన్మదిన వేడుకలను రాజకీయాలకు అతీతంగా అంగరంగ వైభవంగా జరుపుకొందాం..



ఎంజెపి పాఠశాలలో కంటి పరీక్షలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : జాతీయ అంధత్వ మరియు దృష్టిలోపం నివారణ కార్యక్రమంలో భాగంగా, జిల్లా అందత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం ఆధ్వర్యంలో సంతబొమ్మాలి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 215 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో ఆప్తాల్మిక్ అధికారి ఎం ఆర్ కే దాస్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం వున్న 16 మందిని గుర్తించి ఉచిత కళ్లద్దాలకు సిఫారసు చేశారు. విద్యార్థులకు కంటి ఆరోగ్యం-సంరక్షణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.కృష్ణ ఆరోగ్య విస్తరణాధికారి కె శ్రీనివాసరావు, ఆరోగ్య కార్యకర్త డి.లోకేశ్వరి, ఆశా కార్యకర్త బి అపోజమ్మ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన రహదారిలో పనులు ప్రారంభం

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి గాంధీనగర్ ఆంధ్ర బ్యాంక్ రహదారిలో ఆక్రమణలకు గురైన 46 అడుగుల రోడ్‌లో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు గురువారం మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వార్డ్ కౌన్సిలర్ పప్పల ప్రసాద్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పూర్తి కాని రహదారి ఈనాటికీ పూర్తి కావొస్తుందన్నారు. ఈ రహదారిలో కొంత స్థలం గత కొన్నేళ్లుగా ఆక్రమణలకు గురైందని,ఇటీవల వచ్చిన కోర్టు తీర్పు ప్రకారం మున్సిపాలిటీ అధికారులు ఆక్రమాలను తొలగించి ఐదు లక్షల రూపాయలతో యుద్ధ ప్రాతిపదికన రహదారి నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఆక్రమణలకు గురి అయిన రహదారులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నమన్నారు. వివాదంలో ఉన్న రహదారి సమస్యపై కోర్టు తీర్పు మున్సిపాలిటీకి అనుకూలంగా రావడంతో రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని ఇది తన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తన హయాంలో పూర్తి కావటం ప్రజలు తనకు గౌరవించి కౌన్సిలర్ గా గెలిపించినందుకు వారి ఋణం తీర్చుకునే అవకాశం లభించిందని, అలాగే ఇదే వార్డ్ పరిధి లో దొరగారి ఇంటి నుండి రామకృష్ణ మార్గం వరకు సీసీ రోడ్ కూడా పూర్తి చేయటం చాలా సంతోషంగా ఉందని కౌన్సిలర్ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగేంద్ర కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కలగా మిగిలిన రైతు బజార్ ఏర్పాటు... ఉద్దానం మహిళల అవస్థలు..!

విశాలాంధ్ర-పలాస: శర వేగంగా అభివృద్ధి చెందుతున్న పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో రైతు బజార్ లేక పోవడంతో ప్రజలు,చిరు వ్యాపారులు అవస్థలు పడుతున్నారు. రైతు బజార్ ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్లుగా ప్రజలు కోరుతున్న నేటికీ వారి కల నెరవేరడం లేదు. పలాస నియోజకవర్గంలో రైతులు కాయగూరలు పండించకపోయిన ఉద్దాన ప్రాంతానికి చెందిన మహిళలు అనేక కష్టాలు పడి అంతర పంటలుగా కాయగూరలు పండించి వాటిని కాశీబుగ్గకు తెచ్చి అమ్మకాలు జరుపుతుంటారు. వారికి ప్రత్యేక స్థలం లేకపోవడంతో కాశీబుగ్గ బస్టాండ్ ప్రాంతంలో కొంత భాగంలో వేకువన ఉద్దానం ప్రాంతం నుండి తాము పండించే కూరగాయలను మహిళలు తీసుకువచ్చి అమ్మకాలు జరిపి 11 గంటల లోగా తిరిగి వారి గ్రామాలకు చేరుకుంటారు. అయితే ఎండనక, వాననక నడిరోడ్డు పైనే తీసుకొచ్చిన కూరగాయలను అతి తక్కువ ధరలకే అమ్మకాలు చేస్తుంటారు. ఉద్దానం మహిళలు తీసుకొచ్చిన కూరగాయలను కొనుగోలు చేసేందుకు ప్రజలు బారులు తీరుతారు. జంట పట్టణాల్లో గల కాయగూరల దుకాణదారులు సిండికేట్ గా ఏర్పడి తమ ఇష్టానుసారం రేట్లతో అమ్మకాలు జరపడంతో కొనుగోలుదారులు ఉద్దానం మహిళల కాయగూరలపైనే ఆధారపడుతుంటారు. వీరికి సరైన సౌకర్యం లేకపోవడం, అతి తక్కువ ధరలకే అమ్మజూపుతూ తిరిగి వారి గ్రామాలకు చేరుకునేందుకే మొగ్గు చూపుతుంటారు. తమ కష్టాలు ఎప్పటికీ తీరువని మున్సిపాలిటీ గాని, పలు శాఖల అధికారులు గానీ ఒక స్థలాన్ని కేటాయిస్తే మరింత అభివృద్ధి చెందుతామని ఉద్దానం మహిళలు చెబుతున్నారు. ఇది ఇలా ఉండగా మాజీ ఎమ్మెల్యే శివాజీ పాలనలో ఏఎంసీ చైర్మన్ గా వ్యవహరించిన మల్లా శ్రీనివాసరావు చొరవతో కాశీబుగ్గ కేటి రోడ్ లో ఉన్న పాత ఎస్సీ వసతి గృహం ప్రాంతంలో రైతు బజార్ ఏర్పాటు చేసేందుకు అప్పటి అధికారులు చొరవ చూపారు. అయితే ఆ ప్రాంతంలో మాజీ వీఆర్ఓ దివంగత కొక్కిరిగడ్డ తిరుపతిరావు ఇల్లు నిర్మించడం వలన రైతు బజార్‌కు ఆటంకం కలుగుతుందని భావించి ఆ ఇంటిని కూడా కోర్టు ఆదేశాల మేరకు తొలగించారు. అయినా ఆ ప్రాంతంలో రైతు బజార్ ఏర్పాటు కాలేదు. ఈలోగా 2019 ఎన్నికల రావడం వైసిపి ఎమ్మెల్యేగా డాక్టర్ అప్పలరాజు విజయం సాధించడంతో రైతు బజార్ ఏర్పాటుకు ప్రజలు ఎదురు చూశారు. డాక్టర్ అప్పలరాజు సూచనల మేరకు అధికారులు ఆగ మేఘాలపై మూడు రోడ్ల జంక్షన్ వద్ద గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో తాత్కాలికంగా రైతు బజార్ ఏర్పాటు చేశారు. కొన్నాళ్లు సజావుగా సాగిన ఆ తర్వాత రైతు బజార్ ఆనవాళ్లు లేకుండా పోయింది. మళ్లీ యథాస్థితిగా ఉద్దానం మహిళలు తిరిగి తిరిగి కాయగూరలతో బస్టాండ్ ఆవరణలోకి రావలసి వచ్చింది. ఈలోగా ఎన్నికలు రావడం పలాస ఎమ్మెల్యేగా కూటమి అభ్యర్థి గౌతు శిరీష విజయం సాధించడం జరిగిపోయింది. రైతు బజార్ ఏర్పాటు మాత్రం కలగా మిగిలిపోయింది. ఇప్పటికైనా ఎమ్మెల్యే గౌతు శిరీష గాని, సంబంధిత అధికారులు గానీ రైతు బజార్ ఏర్పాటుకు చొరవ చూపుతారని ఉద్దానం మహిళలు, స్థానిక ప్రజలు ఎదురుచూస్తున్నారు.

ముఖ్య అధికారుల గైర్హాజరుతో సాగిన మండల సమావేశం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాలి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం జరిగింది. కీలకమైన శాఖలకు సంబంధించిన ముఖ్య అధికారులు రాకపోవడంతో, ఆశాఖ సంబంధించిన కింది స్థాయి అధికారులు హాజరయ్యారు. ఇరిగేషన్ శాఖ పై సభ్యులు లేవనెత్తే అంశాలపై పూర్తిస్థాయిలో సమాధానం రాలేదు. వైద్య ఆరోగ్యశాఖ తరపున డీజీపురం పిహెచ్సి వైద్యులు డాక్టర్ సుధీర్ మాట్లాడారు. ప్రస్తుతం మండలంలోని నాలుగు పీహెచ్సీలో ఆరు నెలలకు సరిపడా పాముకాటుకు, కుక్క కాటుకు టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పాముకాటుకు నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తే ప్రమాదం తప్పదన్నారు. దీనిపై ఆశ, ఏఎన్ఎంలు తో గ్రామాల్లో విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. వెలుగు అధికారులు మాట్లాడుతూ, పీఎంఈజీ పథకం కింద రూ లక్ష నుంచి, పదిలక్షల వరకు సబ్సిడీపై లోన్లు మంజూరు అవుతున్నాయని తెలిపారు. గ్రామస్థాయిలో చిన్న కుటీర పరిశ్రమలకు ప్రోత్సహించేందుకు 18 నుంచి 50 ఏళ్ల మధ్య వారు బ్యాంకులు ద్వారా రుణాలు పొందొచ్చన్నారు. రెవిన్యూ శాఖపై జరిగిన చర్చలో తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఓటర్ నమోదుకు ఇంటింట సర్వే చేస్తున్నట్లు చెప్పారు. గతంలో జరిగిన శాశ్వత భూహక్కు చట్టంపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తామని తెలిపారు.వ్యవసాయశాఖపై జరిగిన చర్చలో ఎరువులు, డీఏపిలు అందుబాటులో లేవని సభ్యులు సూరాడ రాజారావు లేవనెత్తిన ప్రశ్నలకు వ్యవసాయ అధికారి సురేష్ సమాధానం ఇస్తూ,మూడురోజుల్లో పై అధికారులతో మాట్లాడి అందుబాటులోకి తెస్తామని తెలిపారు. విష సర్పాలు, అడవి జంతువులకు హాని తలపెట్టకుండా అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాల వసంతరెడ్డి, ఎంపీడీవో ప్రేమలీల, వైస్ ఎంపీపీలు పొందల తులసమ్మ రామక్రిష్ణ, నక్క చింతామణి భీమారావ్, వివిధ శాఖల అధికారులు చిన్నవాడు, తహశీల్దార్ ప్రవీణ్, దామోదర పాత్రో, ఎంపీటీసీలు బుడ్డ రాజేశ్వరి, దూబ లక్ష్మీ వేణుగోపాల్ రాజ్, చింతల రాజులు, బచ్చల సుదాకర్, సర్పంచులు శ్రీరంగం వీరాస్వామి, పల్లి జోగారావు, ఎన్ని మన్మదారావు,బుడ్డ మోహన్ రెడ్డి, కళింగపట్నం లక్ష్మీ అప్పారావు, దితరులు పాల్గొన్నారు.

మొక్కలతో ప్రాణ రక్షణ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : వివిధ రకాల వృక్ష జాతులు మానవుని మనుగడుకు వివిధ రూపాల్లో ఉపయోగపడుతుంటాయని ఎం.పి.పి బోర పుష్ప అన్నారు. నేల తల్లి కోసం మొక్కల పెంపకం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె మండల పరిషత్ కార్యాలయం, లొద్దపుట్టి తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని పలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మొక్కలతో నేల సారం పెరుగుతుందని, పర్యావరణ పరిరక్షణ జరిగి ప్రాణాలకు రక్షణ కల్గుతుందని అన్నారు. ఇష్టానుసారంగా మొక్కలు తొలగించడం నేరమని, చాలా మొక్కలు ఔషదాలకు కూడా వినియోగిస్తారని, ప్రతీ ఒక్కరు మొక్కల పెంపకం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ఆమెతో పాటు ఈ కార్యక్రమంలో టి. బరంపురం గ్రామ సర్పంచ్ కారంగి త్రినాథ్, ఏ.పి.ఓ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పెక్టర్‌కు వై.సి.పి నాయకుల స్వాగతం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రెండు రోజుల క్రితం పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం. చిన్నంనాయుడును గురువారం మండలానికి చెందిన పలువురు వై.సి.పి నాయకులు కలిసి స్వాగతించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు బోర పుష్ప, మాజీ ఎమ్పీపి కారంగి మోహనరావు, శాసనం సర్పంచ్ కారంగి త్రినాథ్, దక్కత నూకయ్య, నీలాపు డిల్లీ తదితరులు ఇన్‌స్పెక్టర్‌కు పుష్పగుచ్చాన్ని అందించి దుశ్శాలువతో సత్కరించారు. గ్రామాల్లో శాంతి బద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రోడ్లపై వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా తమతో పాటు ఇతరులకు ఏవిధమైన ఇబ్బందులు కల్గవని పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎం. చిన్నంనాయుడు అన్నారు. గురువారం పురుషోత్తపురం వద్ద జాతీయ రహదారి పై తనిఖీలు నిర్వహించి వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రోడ్డు బద్రతా నియమాలు, వాహన నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతీ ఒక్కరు హెల్మెట్ వినియోగించడం, వాహన పత్రాలు తమతో పాటు ఉంచుకోవడం ప్రధానమని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, నిబంధనలు అతిక్రమించిన వారిపై భారీ జరిమానాలు ఉంటాయని వివరించారు. ఆయనతో పాటు రూరల్ ఎస్సై ఎన్. లక్ష్మణ సిబ్బంది పాల్గొన్నారు.

టౌన్ సిఐగా విజయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-టెక్కలి: మండలలో టౌన్ సిఐ గా అంబటి విజయ్ కుమార్ గురువారం బాధితుల స్వీకరించారు. ఈ సందర్భంగా ఇటీవలే జరిగిన బదిలీలలో భాగంగా టెక్కలికి బదిలీ చేస్తూ డిఐజి ఉత్తరాలు జారీ చేశారు. గతంలో శ్రీకాకుళం వన్ టౌన్ రూరల్, విశాఖ జిల్లాలో ఎస్సైగా ఆయన పని చేశారు. ఈ ఏడాది జనవరిలో సీఐగా పదోన్నత పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. శాంతిభద్రతలకు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని సిఐ విజయ్ కుమార్ తెలిపారు. అనంతరం టెక్కలి ఎస్సైలు, ఏఎస్ఐలు,సిబ్బంది అభినందన తెలిపారు.

ఇళ్ల స్థలాలు కేటాయించిన అధికారులు

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలో వేం ఎం వం పంచాయతీలో గత వైసీపీ ప్రభుత్వం 10 కుటుంబా లకు ఇల్లు పట్టాలు మంజూరు చేసినప్పటికీ వారికి స్థలాలు కేటా యించలేదు. దీనిపై బిజెపి మోర్చా జిల్లా అధ్యక్షులు జన్ని పరమేశ్వరరావు కలెక్టర్ కి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. దానిపై స్పందించిన ఉన్నత అధికారులు వంగర, భీంపురం, సర్యపల్లి గ్రామాల ప్రజలకు స్థలాలు కేటాయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు పులిబంద శ్రీదేవి, టిడిపి పంచాయతీ ప్రధాన కార్యదర్శి యాళ్ల మల్లేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు సతివాడ లక్ష్మయ్య, పొట్నూరు చిరంజీవి, సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

డాక్టర్ ముత్యంకు జన జాగృతి నివాళి

విశాలాంధ్ర-పలాస : జన జాగృతి సాహితీ సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ .కుమార్ నాయక్ అధ్యక్షతన బుధవారం పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రముఖ విప్లవోద్యమ రచయిత, బహు గ్రంథకర్త,సామాజిక విమర్శకుడు, డాక్టర్.ముత్యంకు జన జాగృతి సమాఖ్య ఘన నివాళులు అర్పించింది. సమాఖ్య వ్యవస్థాపకులు డాక్టర్ తెప్పల.కృష్ణమూర్తి తన కవిత ద్వారా డాక్టర్ ముత్యంకు శ్రీకాకుళం జిల్లాతో గల అనుబంధాన్ని, సమగ్రంగా తెలియజేశారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో జాగృతి పరిచే సంస్థలు నిత్యము మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో జన జాగృతి అధ్యక్షులు కుమార్ నాయక్, కోశాధికారి బాలకృష్ణ వర్మ, కళాశాల లెక్చరర్ పి. మధు, లైన్స్ క్లబ్ అధ్యక్షులు హెచ్. వై .దొర,కోశాధికారి ఎస్. అప్పారావు, లయన్ పి. వెంకట్రావు, లయన్ కె.పి. రామన్న, డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-పలాస : పలాస మండలం బొడ్డపాడు వద్దగల 33 కెవి, మాకన్నపల్లి వద్దగల ఎస్ ఎస్ 11 కేవి ఫీడర్ విద్యుత్ లైన్ కు సంబంధించి చెట్ల కొమ్మలు తొలగించే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పలాస డివిజన్ ఈఈ (ఆపరేషన్) పి.యోగేశ్వర రావు గురువారం ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9 నుండి 2 గంటల వరకు మాకన్నపల్లి, చిన్ననీలావతి, పెద్దనీలావతి, కొత్తపూరు, కొబ్బరి చెట్లూరు, సాయినగర్, గురుదాసుపురం, మామిడి మెట్టు, రంగోయి గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగ దారులు సహకరించ వలసిందిగా కోరారు.

ప్రతి ఒక్కరూ విద్యావంతులుగా మారాలన్నదే లక్ష్యం

28 లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం

విశాలాంధ్ర-మందస : ప్రతీ ఒక్కరూ విద్యావంతులుగా మారాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మందస మండల విద్యాశాఖ అధికారి మర్రిపాటి.లక్ష్మణరావు, సెర్ప్ ఏపిఎం గొడబ ప్రసాదరావులు అన్నారు. గురువారం మండల మహిళా సమాఖ్య లో సి ఎఫ్, సీసీ లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓపెన్ స్కూల్(2024-2025) పది, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.19 ఏళ్ళు నిండిన స్త్రీ,పురుషులు అర్హులని,ఎటువంటి విద్య అనుభవం లేకున్నా ఈనెల 28 లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా మందస,హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా నేరుగా దరఖాస్తులు అందజేయవచ్చునని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని సూచించారు.

గ్రామాల్లో ఉపాది పనులు గుర్తించండి

విశాలాంధ్ర-పొందూరు : ఉపాదికూలీలకు పనులు కల్పించేందుకు గ్రామాలలో ఉపాది పనులను గుర్తించాలని ఎంపీడీవో ఎస్. హరిహరరావు ఎస్ఆర్ఆజీఎస్ సిబ్బందికి ఆదేశిం చారు. గురువారం మండలకేంద్రంలోని మండలపరిషత్ సమావేశ భవనంలో ఉపాది హామీ పీల్డ్అసిస్టెంట్లు, ఎస్ఆర్ జీఎస్ అధికారులతో ఉపాధిపనులపై సమావేశం నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వం ఉపాదికూలీలకు ఉపాదిపనులకు కల్పించేందుకు సిద్ధంగా ఉందని ప్రతీ వేతనదారుడికి 100 రోజుల పని కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అందుకే ప్రతీ గ్రామంలోను గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈవోఆర్డి పి సింహాచలం, ఏపీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-పొందూరు: మండలం దళ్ళవలస పీడర్లైన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని విద్యుత్ శాఖ ఏఈ బయ్యన్నాయుడు, ఏఈ దుర్గాప్రసాద్ తెలిపారు. పీడర్లైన్కు అడ్డంగా ఉన్న చెట్టుకొమ్మలు తొలగించడం, మరమ్మత్తులు చేపడుతున్న కారణంగా ఈ పీడర్ పరిధిలో ధర్మపురం, దళ్ళవలస, పిల్లలవలస, పెనుబర్తి. అచ్చిపోలవలస గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరిం చాలని కోరారు.

అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని వరక పంచాయతీలో గల సన్యాసిపుట్టుగ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని గ్రామస్తులు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మేరకు గురువారం గ్రామ సమీపంలో గల మెయిన్ రోడ్డు మూడు రోడ్లు కూడలివద్ద నిర్మించిన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టు ప్రక్కల గ్రామాల భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొత్త వంగడాలను సృష్టించాలి : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అధిక దిగుబడులు వచ్చేలా చూడాలని, అందుకు కొత్త వంగడాలను సృష్టించాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం ఆమదాలవలస రోడ్డులో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రాన్ని గురువారం శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల బాగుకోసం ఎంతగానో కృషిచేస్తున్నదని తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుల ఆధ్వర్యంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. కొరత లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు చెప్పిన సలహాలు, సూచనలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించి, ఆర్థికంగా బలోపేతమవ్వాలని రైతులకు సూచించారు. జిల్లాలోని నేలలు ఉధ్యాన పంటలకు ఎంతో అనుకూలంగా ఉన్నాయన్నారు. జిల్లా రైతులు వాణిజ్య పంటలతో పాటు ఉద్యాన పంటలు వేసుకుంటే అధిక లాభాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. కొత్త తోటల పెంపకానికి ప్రభుత్వం సబ్సిడీ కూడా అందిస్తుందని వివరించారు. రైతులు తమ కావాల్సిన మొక్కల కోసం సంబంధిత ఉద్యానశాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ పంటలు వేసి రైతన్నలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు.

25 నుంచి జీ తెలుగులో ఆదివారమూ సీరియల్స్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జీ తెలుగులో ప్రేక్షకుల ఆదరాభిమానాలతో విజయవంతంగా కొనసాగుతున్న సీరియల్స్ ని ఇక నుంచి ఆదివారం కూడా సిద్ధమైందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రసారమయ్యే సీరియల్స్ అన్నీ ఈ నెల 25 నుంచి ఆదివారం కూడా ప్రసారం అవుతాయన్నారు. చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి, మా అన్నయ్య, నిండు నూరేళ్ళ సావాసం, మేఘసందేశం, పడమటి సంధ్యారాగం, త్రినయని సీరియల్స్ ఇకనుంచి ఆదివారం కూడా తమ అభిమానులను అలరిస్తాయన్నారు. చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సాయంత్రం 6 గంటలకు, మా అన్నయ్య 6:30 గంటలకు, నిండు నూరేళ్ళ సావాసం రాత్రి 7 గంటలకు, మేఘసందేశం 7:30 గంటలకు, పడమటి సంధ్యారాగం 8 గంటలకు, త్రినయని 8:30 గంటలకు ప్రసారం కానున్నాయన్నారు. మధ్యాహ్నం సీరియల్స్ మాత్రం యథాతథంగా సోమవారం నుంచి శనివారం వరకు వాటి సమయాల్లో ప్రసారమై ప్రేక్షకులను అలరిస్తాయన్నారు.ఈ నాన్ స్టాప్ సీరియల్ ట్రీట్‌తో పాటు ఈ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బ్లాక్ బస్టర్ హిట్ పిండం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ను కూడా అందిస్తోందన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-జలుమూరు: జిల్లా అందత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం వారి సౌజన్యంతో శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జలుమూరు మండలం చల్లవానిపేట శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో స్థానిక సర్పంచ్ పంచిరెడ్డి రామచంద్రరావు సంపూర్ణ సహకారంతో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం ఎంతో అభినందదాయకమని సర్పంచ్ పంచి రెడ్డి రామచంద్ర రావు అన్నారు. ఈ శిబిరంలో 84 మంది కంటి రోగులను పరీక్షలు చేయగా 35 మందికి కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. కంటి నరాల చికిత్స కోసం ఇద్దరు కంటిపై పొర చికిత్స కోసం ముగ్గురు చిన్నపిల్లల కంటి చికిత్స కోసం ఒకరు వీరిని ప్రత్యేకంగా శంకర్ ఫౌండేషన్ వద్ద ఉన్న స్పెషలిస్ట్ ప్రముఖ డాక్టర్లచే చికిత్స చేయుటకు ఈ శిబిరం నుండి మా వద్దకు తీసుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంచర్ రెడ్డి రామచంద్రరావు. శంకర్ ఫౌండేషన్ సహాయం వైద్యాధికారిని జాక్సన్ క్యాంప్ కోఆర్డినేటర్ సిహెచ్ అశ్విని కుమార్. నర్సింగ సిబ్బంది ఆదిలక్ష్మి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిగత విభేద స్థలానికి మున్సిపల్ హెచ్చరిక బోర్డు తగదు

స్థల యాజమాని ఆవేదన

విశాలాంధ్ర-ఆమదాలవలస: పట్టణంలో గల 18వ వార్డుకొత్త వీధి మెయిన్ రోడ్డును ఆనుకొని ఉన్న, సుమారు సెంటుస్థలానికి కొందరు వ్యక్తులతో ఉన్నవి భేదాలు కారణంగా ఈ స్థలంలో ఉన్న నిర్మాణాలు నిలిచిపోవడంతో, ఈ స్థలానికి స్థానిక మున్సిపాలిటీ యాజ మాన్యం, ఈ స్థలము తమది అంటూ, హెచ్చరిక బోర్డు పెట్టడం తగదని, ఈ స్థలం యాజమాని కూన చక్రవర్తి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తన నివాస ఇంటి సమీపంలో ఉన్న ఈ స్థలం గత ఏడేళ్ల క్రితం, ఒక వ్యక్తి వద్ద, పక్కా డాక్యు మెంట్స్ ప్రాప్తికి ప్రభుత్వానికి రిజి స్ట్రేషన్ చలనాలు చెల్లించి, కొనుగోలు చేసుకున్నానని, ఆయన తెలిపారు. 1996 నుండి మూడు లింక్ డాక్యు మెంట్లు గల, ఈ స్థలం సర్వే నెంబరు 71/9ఎ నివాసిత గ్రా మకంఠంగా ఉందని ఆయన అన్నారు. ఈ స్థలం నాటి నుం డి నేటి వరకు, నా స్వాధీన అనుభవం హక్కులతో ఉందని, ఆయన వివరించారు. ఈ స్థలానికి సంబంధించిన కొంద రు వ్యక్తులు తో, వ్యక్తిగత, విభే దాలు కారణంగా లేనిపోని రి మార్కులు సృష్టిస్తూ, తప్పుడు ప్రచారాలు సాగిస్తున్నారని చక్ర వర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఇప్పటికే స్థానిక శాసనసభ్యులు దృష్టికి తీసుకు వెళ్లామని ఇప్పటికైనా మున్సి పల్ అధికారులు స్పందించి, ఈ స్థలానికి సంబంధించిన మా రికార్డులను క్షుణ్ణంగా పరి శీలించి, ఈ స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు ను తొల గించాలని చక్రవర్తి కోరారు. లేనిపక్షంలో తాము న్యాయ స్థానాన్ని ఆశ్ర యించాల్సి ఉంటుందని చక్రవర్తి ఆవేదన చెందారు.

ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని కే కొత్తూరు భారతీయ విద్యా కేంద్రం వారి ఆర్ష విజ్ఞాన భారతి పాఠశాలలో గురువారం ప్రపంచ జానపద దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే జానపద వేషం లో జాలరి నృత్య ప్రదర్శన చేయించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు మార్పు అనిల్ మాట్లాడుతూ నేటి సాంకేతిక యుగం లో అంతరించి పోతున్న కళలను విద్యార్థులకు తెలియజేయవలసిన అవసరం ఉపాధ్యాయులు పై వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శిరీష, సరిత, జ్యోతి, సుహాసిని, రాజేశ్వరి, ఝాన్సీ, మాదికమ్మా, కృష్ణ కుమార్, అంజలి, లక్ష్మి, అంజలి, జ్యోతి, జయలక్ష్మి పాల్గొన్నారు.

నేడు పంచాయతీలో గ్రామసభలు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఉపాధి హామీ పథకం కిందప్రతి పాదించిన పనులను విస్తృతం గా గ్రామ సభల్లో చర్చించాలన్న ఉద్దేశంతో నోడల్ అధికారుల ను పంచాయతీలకు నియమిం చారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో గ్రామ సభలు నిర్వహించి గ్రామాలకు కావలసిన అభివృద్ధి పనులను గ్రామస్తులే స్వయంగా ఎంపిక చేసుకునే విధంగా ఉపాధి హా మీ పథకం ఆధ్వర్యంలో పన లు చేపట్టేందుకు కానీ ప్రభు త్వం చర్యలు తీసుకుంది. ఇందుకుగాను అన్ని గ్రామ పంచాయతీలు ప్రజలు సమా వేశాలకు హాజరై గ్రామానికి అవసరమైన అభివృద్ధి పను లను ఎంపిక చేసుకుని వాటి నిర్మాణాలు చేసే విధంగా గ్రామ సభలో ఉపకరిస్తాయని అధి కారులు భావిస్తున్నారు. ఇది ఎలా ఉండగా 30 గ్రామపంచా యతీలకు ఒకేసారి సమావేశా లు నిర్వహించేందుకు వీలుగా ఒక్కో గ్రామానికి ప్రత్యేక అధి కారులను ఎంపీడీవో కార్యాల యం విడుదల చేసింది. ఉద యం 10 గంటలకే గ్రామ ప్రజ లతో పాటు అధికారులు ఆ సమావేశానికి హాజరై గ్రామస్తు ల తో చర్చించి అభివృద్ధి పనులు ఎంపిక చేయనున్నా రు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేసే పనులు పారదర్శకంగా ఉండా లన్న ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

ఆదర్శ పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని రాజపురం ఆదర్శ పాఠశాలలో జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో సోంపేట ఆరోగ్యవరం కంటి ఆసుపత్రి వారి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న సుమారు 460 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. కంటి చూపు ఇబ్బంది ఉన్న విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం ఈశ్వర రావు, అధ్యాపక సిబ్బంది, ఆరోగ్యవరం కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.